టెట్ – 2 తెలుగు – మెథడాలజీ

# 5. విద్యా సాంకేతిక శాస్త్రం - సహ పాఠ్య కార్యక్రమాలు

1. 'చీకటిని తిడుతూ కూర్చోకు చిరుదీపం వెలిగించు' అనే నినాదాన్ని గ్రహించాల్సింది?
ఎ) భాషోపాధ్యాయుడు బి) విద్యార్థి సి) శాస్త్రవేత్తలు డి) చరిత్రకారులు

2. కిందివాటిలో శ్రవణ పరికరం?
ఎ) ఫ్లాష్ కార్డులు బి) తోలు బొమ్మలు సి) పత్రికలు డి) టేప్ రికార్డర్

3. 'టెలివిజన్' ఏ రకానికి చెందిన బోధనోపకరణం?
ఎ) శ్రవ్య బి) దృశ్య సి) దృశ్య – శ్రవణ డి) ఇవేవీ కాదు

4. భాషా ప్రయోగశాలలో ప్రధానమైనది?
ఎ) టేప్ రికార్డర్ బి) చార్టులు సి) నమూనాలు డి) గోడ పత్రికలు

5. పాఠశాల స్థాయి పాఠ్యాంశాలను ఎన్నుకొని, నిపుణులతో పాఠాలు రాయించి, దూరదర్శన్ ద్వారా ప్రసారం చేస్తున్న సంస్థ ?
ఎ) జిల్లా ప్రాథమిక విద్యా పథకం (DPEP)
బి) రాష్ట్ర విద్యాసాంకేతిక సంస్థ (SIET)
సి) ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యా ప్రాజెక్టు (APPEP)
డి) పైవన్నీ

6. విద్యారంగంలో విప్లవం తెచ్చింది?
ఎ) రేడియో బి) మెరుపు అట్టలు సి) టి.వి. డి) కంప్యూటర్

7. భాషా బోధనకు విద్యా సాంకేతిక శాస్త్రం అందించిన వరం?
ఎ) భాషా శిక్షణ బి) భాషా ప్రయోగశాల సి) రేడియో పాఠం డి) పండిత శిక్షణ

8. భాషా ప్రయోగశాల దేనికి తోడ్పడుతుంది?
ఎ) బోధనకు బి) అభ్యసనానికి సి) మూల్యాంకనానికి డి) ఇవన్నీ

9. ఆటల ద్వారా జరిగే అభ్యసనంలో కీలక పాత్ర ఎవరిది?
ఎ) ఉపాధ్యాయుడు బి) సహాయకుడు సి) విద్యార్థి డి) శిక్షకుడు

10. భాషా ప్రయోగశాలలో ఉండే విభాగం?
ఎ) వినేబూతు బి) సలహాదారు బూతు సి) కంట్రోల్ రూం డి) పైవన్నీ

11. 'తోలు బొమ్మలు' ఏరకమైన బోధనోపకరణం?
ఎ) శ్రవ్య బి) దృశ్య సి) శ్రవ్య – దృశ్య డి) అభినయ

12. కె.యు. బ్యాండ్ ఛానల్ ద్వారా పాఠశాలలకు విద్యాకార్యక్రమాలను ప్రసారం చేస్తున్నది?
ఎ) SIET బి) APPEP సి) DPEP డి) SCERT

13. భాషా ప్రయోగశాలలో ఏ నైపుణ్యానికి ప్రాధాన్యం లేదు?

ఎ) చదవడం బి) రాయడం సి) మొదటి రెండు డి) శ్రవణం

14. విద్యార్థికి ఇతరుల ప్రమేయం లేకుండా, ఇతరుల వల్ల అతని పనికి భంగం కలగకుండా అభ్యాసం చేయడానికి వీలు కలిగించేది?

ఎ) వినే బూత్ బి) సలహాదారు బూత్ సి) కంట్రోల్ రూం డి) రేడియో

15. సమాచారాన్ని భద్రపరిచి, విశ్లేషించి, ఆశించిన సమాచారం అందించే సాధనంగా వాడుతున్నది?

ఎ) రేడియో బి) టెలివిజన్ సి) కంప్యూటర్ డి) చలన చిత్రం

16. ఆలోచనల్ని, ఊహల్ని, భావాల్ని సృజనాత్మకంగా, కళాత్మకంగా వ్యక్తీకరించడమే?

ఎ) అంత్యాక్షరి బి) పద్య పఠనం ఆటలు సి) పత్రికా నిర్వహణ డి) రచన

17. గౌతమీ గ్రంథాలయం ఎక్కడ ఉంది?

ఎ) రాజమండ్రి బి) గుంటూరు సి) విజయనగరం డి) విశాఖపట్టణం

18. విజయనగరం దర్శించగానే గుర్తుకు వచ్చేది ఏ కవి?

ఎ) శ్రీశ్రీ బి) కందుకూరి సి) గురజాడ డి) తిలక్

19. పాఠశాల సారస్వత సంఘానికి ఉపాధ్యక్షులుగా ఉండాల్సినది?

ఎ) ప్రధానోపాధ్యాయుడు బి) భాషోపాధ్యాయుడు

సి) విద్యార్థి డి) విద్యాశాఖాధికారి

20. పాఠశాలకు 'గుండె' వంటిది ?

ఎ) సారస్వత సంఘం బి) మూల గ్రంథాలు

సి) భాషా విహార యాత్రలు డి) గ్రంథాలయం

21. తెలుగు చదివే విద్యార్థులకు పరామర్శ గ్రంథంగా ఉపయోగపడేది ?

ఎ) శబ్దార్థ చంద్రిక బి) పూర్వగాథాలహరి

సి) విద్యార్థి కల్పతరువు డి) పైవన్నీ

22. విద్యార్థి అక్కడే కూర్చొని చదవడానికి వీలైన పత్రికలు, చిన్న పుస్తకాలు ఉండే ప్రదేశం?

ఎ) పఠనాలయం బి) తరగతి గది సి) ప్రయోగశాల డి) పైవన్నీ

23. ''భాషతో కూడుకొన్నదే జీవితం; భాష లేని జీవనం బాధాకరం'' అని గుర్తించాల్సింది?

ఎ) ప్రధానోపాధ్యాయుడు బి) భాషోపాధ్యాయుడు

సి) విద్యార్థి డి) పరిశోధకుడు

24. 'TLM' అని దేనిని అంటారు?

ఎ) గ్రంథాలు బి) పరిశోధనలు

సి) బోధనాభ్యసన సామగ్రి డి) సాంకేతిక శాస్త్రం

25. రాజమండ్రి నగరం దర్శించగానే గుర్తుకు వచ్చే కవి?

ఎ) నన్నయ బి) కందుకూరి సి) మొదటి ఇద్దరూ డి) గురజాడ

**సమాధానాలు**

1) ఎ2) డి 3) సి 4) ఎ 5) బి 6) డి 7) బి 8) డి 9) ఎ 10) డి11) బి12) సి13) సి14) ఎ15) సి 16) డి17) ఎ18) సి19) బి20) డి21) డి22) ఎ23) సి24) సి25) సి

SAKSHI